https://teluguislam.net



# ఫిత్రాదానం

**150వ అంశం:** ఫిత్రాదానం చేయటం విధి.

**151వ అంశం:** ఫిత్రాదానం ఉపవాస స్థితిలో జరిగిపోయిన పాపాల ప్రక్షాళన కొరకు ఉద్దేశించబడినది.

**152వ అంశం:** పండుగ నమాజుకు ముందే ఫిత్రాదానం చేయాలి. లేకపోతే అది సాధారణ దానంగా పరిగణించబడుతుంది.

**153వ అంశం:**

జకాత్ దానం పుచ్చుకోవటానికి అర్హులైనవారే ఫిత్రాదానం తీసుకోవటానికి అర్హులు.

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: فَرَضَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ زَكَاةَ الْفِطْرِ طُهْرَةً لِلصَّائِمِ مِنَ اللَّغْوِ وَالرَّفَثِ وَطُعْمَةً لِلْمَسَاكِيْنِ فَمَنْ أَدَّاهَا قَبْلَ الصَّلاَةِ فَهِيَ زَكَاةٌ مَقْبُوْلَةٌ، وَمَنْ أَدَّاهَا بَعْدَ الصَّلاَةِ فَهِيَ صَدَقَةٌ مِنَ الصَّدَقَاتِ.

رواه احمد وابن ماجه[1] (صحيح)

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఉపవాసిని అతని వల్ల జరిగిన వ్యర్థమైన అశ్లీలమైన మాటల వల్ల జరిగే పాప ప్రక్షాళన చేయటం కోసం, నిరుపేదల భోజన ఏర్పాటు కోసం ఫిత్రా దానాన్ని విధిగా చేశారు. ఎవరయితే దాన్ని పండుగ నమాజ్ కంటే ముందు నెరవేరుస్తారో వారి ఫిత్రాదానం ఆమోదించబడుతుంది. మరెవరయితే నమాజ్ తర్వాత ఫిత్రాదానం చెల్లిస్తారో వారి దానం సాధారణ దానంగా పరిగణించ బడుతుంది. *(అహ్మద్, ఇబ్నెమాజా-సహీహ్)*★

**154వ అంశం:** ఫిత్రాదానం ఒక 'సా' పరిమాణంలో చెల్లించాలి. సా అనేది పావు తక్కువ మూడు సేర్లకు లేదా 2 1/2 కి.గ్రా॥లకు సమానమైన కొలమానం.

**155వ అంశం:** ఫిత్రాదానం చేయటం ప్రతి ముస్లిం విధి. అతను బానిస అయినా స్వేచ్ఛా పరుడైనా స్త్రీ అయినా, పురుషుడయినా, పెద్దవాడయినా, పిన్నవాడయినా, ఉపవాసి అయినా ఉపవాసం లేనివాడయినా జకాత్ ఇచ్చే స్తోమత కలిగిన వాడయినా లేనివాడయినా సరే;

---

★ *అల్బానీ గారి సహీహ్ సుననె ఇబ్నెమాజా మొదటి సంపుటి 1480వ హదీసు*

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: فَرَضَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ زَكَاةَ الْفِطْرِ مِنْ رَمَضَانَ صَاعًا مِنْ تَمْرٍ أَوْ صَاعًا مِنْ شَعِيرٍ عَلَى الْعَبْدِ وَالْحُرِّ وَالذَّكَرِ وَالْأُنْثَى وَالصَّغِيرِ وَالْكَبِيرِ مِنَ الْمُسْلِمِينَ. متفق عليه[1]

హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ప్రతి ముస్లిం బానిస, స్వేచ్ఛాపరుడు, స్త్రీ పురుషులు, పెద్దలు, పిన్నలు అందరూ ఒక సా బార్లీ లేదా ఒక సా ఖర్జూరపండ్లు ఫిత్రాదానంగా ఇవ్వటాన్ని విధిగా చేశారు. *(బుఖారీ-ముస్లిం)*[1]

గమనిక: ఒక పగలు ఒక రాత్రి భోజన సామాగ్రి కూడా లేనివారు మాత్రం ఫిత్రాదానం చెల్లించనవసరం లేదు.

**156వ అంశం :** ఫిత్రాదానం ధాన్యం రూపేణా ఇవ్వటం ఉత్తమం.

**157వ అంశం:** గోధుమలు, బియ్యం, బార్లీ, ఖర్జూరపండ్లు, కిష్మిష్, జొన్నల్లో ఏది (ఎక్కువగా) వాడుకలో ఉంటుందో అదే ఇవ్వాలి.

عَنْ أَبِي سَعِيدٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كُنَّا نُخْرِجُ زَكَاةَ الْفِطْرِ صَاعًا مِنْ طَعَامٍ أَوْ صَاعًا مِنْ شَعِيرٍ أَوْ صَاعًا مِنْ تَمْرٍ أَوْ صَاعًا مِنْ أَقِطٍ أَوْ صَاعًا مِنْ زَبِيبٍ. متفق عليه[2]

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం: మేము ఒక సా ధాన్యం గాని లేక ఒక సా బార్లీ గాని లేక ఒక సా ఖర్జూరపండ్లు గాని ఒక సా కిష్మిష్ గాని లేదా ఒక సా జున్ను గాని ఫిత్రాదానంగా ఇచ్చేవాళ్లం. *(బుఖారీ-ముస్లిం)*[2]

**158వ అంశం :** చివరి ఉపవాసం విరమించిన (ఇఫ్తార్ చేసుకున్న) తర్వాత నుంచి ఫిత్రాదానం చెల్లించే సమయం మొదలవుతుంది. పండుగకు ఒకటి రెండు రోజుల ముందు కూడా చెల్లించవచ్చు.

**159వ అంశం :** ఇంటిపెద్ద తన ఇంటివారి తరఫు నుండి అంటే భార్య, పిల్లలు, నౌకర్ల తరఫు నుండి ఫిత్రాదానం చెల్లించాలి.

عَنْ نَافِعٍ كَانَ ابْنُ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا يُعْطِي عَنِ الصَّغِيرِ وَالْكَبِيرِ حَتَّى إِنْ كَانَ لَيُعْطِي عَنْ بَنِيَّ وَكَانَ ابْنُ عُمَرَ يُعْطِيهَا الَّذِينَ يَقْبَلُونَهَا وَكَانُوا يُعْطُونَ قَبْلَ الْفِطْرِ بِيَوْمٍ أَوْ يَوْمَيْنِ. رواه البخاري[1]

హజ్రత్ నాఫె (రజి) కథనం: ఇబ్నె ఉమర్ (రజి) తన ఇంట్లోని పెద్దలు, పిన్నలందరి తరఫున ఫిత్రాదానం చెల్లించేవారు. ఆఖరికి నా కుమారుల తరఫున కూడా చెల్లించేవారు. ఆయన పుచ్చుకునేవారికి ఆ దానం ఇచ్చేవారు. ఇంకా ఫిత్ర్ పండుగకు ఒకటి రెండు రోజులు ముందే ఫిత్రాదానం చెల్లించేవారు. *(బుఖారీ)*[3]

---

1) సహీహ్ బుఖారీ, జకాత్ ప్రకరణం
2) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 572వ హదీసు 3) జకాత్ ప్రకరణం